తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
28 మార్చి 2024
పేజీలు : 08
Follow :



## 100 రోజుల పాలనే

# మా రెఫరెండం

## ప్రజాసమస్యలను తీర్చడానికే ఆరు గ్యారెంటీల అమలు

- ఎన్నికల కోడ్ వల్లే సంక్షేమ పథకాలు ఆగిపోయాయి
- నిజమైన ప్రతిపక్షంలో ఉండి సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తాం
- మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- కేటీఆర్ మానసిక స్థితి బాగాలేదు
- కవిత జైల్లో ఉంటే గోవాలో విందు వినోదాలలో కేటీఆర్ 4లో..

**మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో 100 రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన పరి పాలననే మా రెఫరెండంగా పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల ముందుకు పోతామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాదులోని గాంధీ భవన్‌లో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఇక తెలంగాణాలో అధికారంలోకి రావడానికి ఆస్కారం లేదని ఫోన్ ట్యాపింగ్ కేసు తర్వాత కాలం చెల్లిందని ఆయన స్పష్టం చేశారు.

## యదేచ్ఛగా అక్రమ

# బ్లాస్టింగులు

### పట్టించుకోని అధికారులు



**తూప్రాన్ మార్చి 27 (జనం సాక్షి):**
మనోహరాబాద్ మండలంలో అక్రమ బ్లాస్టింగ్లు, అక్రమ మట్టి రవాణా అధికారుల అండదండలతో వ్యతిరేక కొనసాగుతున్నాయి. విచ్చలవిడిగా అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకున్నా బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం ఎలాంటి అనుమతి లేకుండా మైనింగ్ పనులు నిర్వహిం చోద్దని ప్రభుత్వం ఒకవైపు కట్టడి చేస్తుంటే యదేచ్ఛగా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులను అడ్డం పెట్టుకొని బ్లాస్టింగ్లు మట్టి రామనాలు రాత్రి వేళల్లో చేస్తున్నారు. మనోహరాబాద్ మండలంలో కల్లాకల్, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, కూచారం, పారిశ్రామిక వాడలలో ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. కళ్ళకల్, స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్ళు దారిలో ఓ ప్రైవేటు వెంచర్‌లో నెల రోజుల నుండి బ్లాస్టింగులు నిర్వహిస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వం అవినీతి అక్రమాలకు ఎలాంటి తావు లేదని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదని ప్రభుత్వం చెబుతున్న మైనింగ్ చేయొద్దంటుంటే మరోపక్క నాయకుల అండదండలతోనే పనులు చేపడుతున్నామని భూములు కొనుగోలు చేసిన వారు తెలుపుతున్నారు. 4లో..

# దేశంలో మోదీ గ్యారంటీకి మించిన గ్యారంటీ లేదు

- మహబూబ్ నగర్ లో డీకే అరుణ గెలిపే అభివృద్ధికి పునాది
- జడ్చర్లలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల్లో వేసే ప్రతి ఓటు దేశం కోసం వేసే ఓటు అని నమ్మి ప్రతి వ్యక్తి బిజెపికి ఓటు వేయాలని మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి మంచి నాయకుడు ప్రధానిగా కావాలంటే బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీని ప్రధాని చేయాలని ఆమె అన్నారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు పార్టీ కోసం సైనికుల వలె పనిచేయాలని, పార్టీ ఆదేశానుసారం ఈనెల 29 నుంచి మండల స్థాయిసమావేశాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు .నాయకులు, కార్యకర్తలు సమన్వయం ప్రతి బూత్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలని ఆమె సూచించారు. ప్రజలకు మనమంతా కలిసి భరోసా కలిగిస్తే ప్రజలు బిజెపికి ఓటు వేసే అవకాశం ఉందని ఆమె అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ గ్యారంటీకి మించిన గ్యారంటీ మరొకటి లేదని, దేశం అభివృద్ధి చెందాలంటే, శత్రుదేశాల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మళ్లీ నరేంద్ర మోడీ ప్రధాని కావాలని డీకే అరుణ అన్నారు.



## ఘనంగా ముగిసిన వసంతోత్సవం..

**చేర్యాల మార్చి 27 (జనం సాక్షి):**
కాముని దహనం మొదలు హెూలీ పండుగ తెల్లారి వరకు మూడు రోజుల పాటు గత 60 ఏండ్లుగా జరుపుతున్న వసంతోత్సవం, డోలా ఉత్సవం చేర్యాల వేణు గోపాల స్వామి దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి వైభవంగా అశేష భక్తుల పూజలతో కోలాటాలతో లాలీ జోల పాటలతో సహజ సిద్ధమైన ప్రకృతి సిద్ధమైన రంగులను భక్తులపై స్వామి వారి ప్రసాదంగా ప్రధాన అర్చకులు శేషా చార్యులు రాజు స్వామీ లు భక్తులపై చల్లి కార్యక్రమాన్ని దివ్యంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ భగవానుడు రేపల్లెలో అందరితో కలిసి అందరినీ కలుపుకు పోయే గుణాన్ని అలవరచడం కోసమే ఈ వసంతోత్సవం ఆడడం జర్గిందని రాజు స్వామీ శాస్త్ర ప్రవచనన్ని అందించారు. కార్యక్రమంలో సరోజని, పద్మ, అనురాధ, శ్రీదేవి, లక్ష్మి, అన్నపూర్ణ, రేణుక, బండి గీత, వనిత, తడక లింగమూర్తి, లక్ష్మణ్, కల్కి రమేష్, కనకయ్య, దేవర నర్సిరెడ్డితో పాటు సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా దంపతులు

**చేర్యాల మార్చి 27 (జనం సాక్షి):**
చేర్యాల మండలకేంద్రంలోని శివజ్యోతి ఫంక్షన్ హల్లో జరిగిన పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పెంబర్ల కనకయ్య యాదవ్ కూతురు వైష్ణవి వివాహ వేడుకలో బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం

### హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల మార్చి 27 (జనం సాక్షి):**
చేర్యాల మండలం నాగపూరి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణ మహెూత్సవంలో బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా అర్చకులు వేదమంత్రాలతో నిర్వహించిన ప్రత్యేక పూజాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.

# బీజేపీలోకి పెరుగుతున్న వలసలు

### వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ

**వనపర్తి బ్యూరో మార్చి 27 (జనం సాక్షి)**
నాగర్ కర్నూలు భాజపా అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని,మోడీ పరిపాలన చూసి బీజేపీలోకి చేరుతున్నారని, జిల్లా బీజేపీ అధ్యక్షులు డి. నారాయణ తెలిపారు. బుధవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో చిన్నగుంటపల్లి గ్రామం వనపర్తి మండలానికి సంబంధించిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన లక్ష్మయ్య యాదవ్ సమన్వయంతో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మన లక్ష్యం నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ను వనపర్తి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో, గెలుపులో ప్రధాన భాగస్వామ్యం కావాలని దానికి గాను అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని, మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రాబోతున్నది కావున, నాగర్ కర్నూల్‌లో కూడా బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించినట్లయితే నియోజకవర్గంలో చేయవలసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకోవడానికి మనకు ఏకైక అవకాశమని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నుండి సర్పంచులు, ఎంపీటీసీల/ జెడ్పిటిసి మరియు సింగిల్ విండోలలో నాయకులను తయారు చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. జడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని దానిని అందరూ ఉపయోగించుకొని ఉపాధిని చేకూర్చుకోవాలని యువకులు పెద్ద మొత్తంలో బిజెపికి సపోర్ట్ చేయాలని కోరడం జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ బిజెపి గతంలో కౌన్సిలర్ స్థాయి నుంచి ఈరోజు పార్లమెంటు సెగ్మెంట్ను గెలిచే స్థితి వరకు చేరుకున్నందున , గెలుపు అతి దగ్గరలో ఉందని దీనికి కార్యకర్తలు అందరూ నిరంతరం కృషి చేసి భరత్ ప్రసాద్ కు భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా



ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, దాసరాజు ప్రవీణ్, మండల అధ్యక్షుడు సంద వెంకటేష్, మాజీ మండల అధ్యక్షుడు ఎద్దుల దేవేందర్, వాకిటి సుదర్శన్, జైపాల్ రెడ్డి బూత్ కమిటీ అధ్యక్షుడు మధు సూధన్ రెడ్డి, మేడమోని కుమార్, కరుణాకర్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కె.చిన్నయ్య బి.విష్ణు టి.పవన్ జి.మల్లేష్, జి.నరసింహ, జి.రమేష్, ఏ.శేఖర్,మహేష్, పి.బాలకృష్ణ, కే.తిరుపతి, భరత్, ఏ.భగవంతు, జయంత్, ప్రవీణ్, పి.కార్తీక్, పి.శివ, అమరేందర్, కే.స్వామి, ఏ. రాజు, కుమార్ ,ఎం.రాజవర్ధన్, జి. ఆంజనేయులు, కే.రాజు, జె. బాలరాజు ఈ. వంశీ ,డి.బాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గున్న లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులున్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

**చేర్యాల మార్చి 27 (జనం సాక్షి) :**
చేర్యాల మండలం నుండి పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు పెంబర్ల కనకయ్య యాదవ్ కుమార్తె వైష్ణవి-కృపాకర్ యాదవుల వివాహ వేడుకలు బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని శివ జ్యోతి ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు జనగామ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు ఉన్నారు.





## ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
రాష్ట్ర బిజెపి ఎస్సీ మో ర్చా అధికార ప్రతినిధిగా నారాయణపేట జిల్లా కు చెందిన ఎస్.విజయ్ కుమార్ ను రాష్ట్ర ఎస్సీ మో ర్చా అధ్యక్షుడు ,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నియమించారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ పదవి వచ్చేందుకు సహకరించిన బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కొండయ్య, రతంగ్ పాండు రెడ్డి, జలంధర్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు పి శ్రీనివాసులు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎస్సీలను ఏకంచేసి బిజెపి పటిష్టానికి కృషి చేస్తానని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పని చేస్తామని అన్నారు.

## బీరప్ప కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా

**చేర్యాల మార్చి 27 (జనం సాక్షి):**
ధూల్మిట్ట మండలం లింగాపూర్ గ్రామంలో బీరప్ప గుడిలో కళ్యాణమహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వామి వారిని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ.. కుల ఆచార వ్యవహారాలను సంరక్షించుకునేందుకు కురుమలు తరచూ ఇలాంటి ఉత్సవాలు జరపడం అభినందనీయమని తెలిపారు. అదే విధంగా బీరప్ప స్వామి పండుగకు పురాతన కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన తెలిపారు. అనంతరం పూజల తర్వాత పండితులు ఎమ్మెల్యేకు ఆశీర్వాదాలను అందించారు.



# పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి

### టీవీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



**మక్తల్ మార్చి 27 (జనం సాక్షి)**

తెలంగాణలో టెట్ ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమే అని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడంతో నిరుద్యోగులపై భారం మోపడమే అవుతుందని మండిపడ్డారు. నోటిఫికేషన్ లో ఒక పేపర్ కు దరఖాస్తు చేసుకుంటే రూ వెయ్యి, రెండు పేపర్లకు రెండు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. ఒకేసారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందికి గురవుతారని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులపై అప్లికేషన్ల పేరుతో వసూలు చేసే వైఖరి సరికాదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోవు అనడానికి నిదర్శనం ఇదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు అప్లికేషన్ ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వమంటే ఫీజులు పెంచడం, నిరుద్యోగులపై భారం మోపడమేనా అని ప్రశ్నించారు. పెంచిన ఫీజులను తగ్గించాలని లేదంటే తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని మహేష్ గౌడ్ హెచ్చరించారు.

# టెట్ అర్హత పరీక్ష రుసుం తగ్గించండి

### కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డి.మురళి

**వీపనగండ్ల మార్చి 28 (జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయ టెట్ అర్హత పరీక్ష పెంచిన రుసుం ను తగ్గించాలని కుల వివక్ష పోరాట సమితి(కెవిపిఎస్) జిల్లా సహాయ కార్యదర్శి డి మురళి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ లేక చాలామంది విద్యార్థులు యువకులు నిరుద్యోగులుగా మారారని, ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల భర్తీ ప్రక్రియకు నోటిఫికేషన్ విడుదల చేయడం అభినందనీయమని తెలిపారు. ఇప్పటికే చాలామంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ప్రైవేట్ కోచింగ్ కేంద్రాల లో ఫీజులు కడుతూ శిక్షణ తీసుకుంటున్నారని, కొందరు నిరుద్యోగులు ప్రైవేటు వసతి గృహాలలో ఉంటూ అధిక ఫీజులు చెల్లిస్తూ శిక్షణ తీసుకుంటున్నారని ఇది నిరుద్యోగులకు చాలా భారంగా మారిన విషయం ప్రభుత్వానికి తెలుసని అయినా టెట్ అర్హత పరీక్ష రుసుం ను ఒక పేపర్ కు 200/- రూపాయలు ఉండగా 1000/- రూపాయలు పెంచడం రెండు పేపర్ల కు 300/- రూపాయలు 2000/- రూపాయలు పెంచడం నిరుద్యోగులకు భారంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి పెంచిన టెట్ అర్హత పరీక్ష రుసుమును తగ్గించాలని, నిరుద్యోగుల పైన ఆర్థిక భారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# ఈ గోడ రాతలకు ఎన్నికల కోడ్ వర్తించదా




**మల్దకల్ మార్చి 27 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 16వ తేదీన కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసింది.ఎక్కడ కూడా గోడ రాతలు, వివిధ పార్టీల జెండాలు లేకుండా చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. కానీ నోటిఫికేషన్ వచ్చి 12 రోజులు కావస్తున్న అధికారులకు మాత్రం ఈ గోడ రాతలు కనిపించడం లేదా అని పలువురు చర్చించుకుంటున్నారు. రెండు పార్టీకి చెందిన వాల్ రైటింగ్ రాసి ఉన్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోలేదా...కావాలని తమకేమీ పట్టినట్లుగా అధికారులు ఉండడమేమిటని గుసగుస ఆడుతున్నారు.ప్రతిరోజు ఐజా గద్వాల్ ఆర్ అండ్ బి రోడ్డు మీద పోతుంటారు వస్తుంటారు కానీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారని ప్రజలు అంటున్నారు. మంగంపేట గ్రామం స్టేజి వద్ద కల్వర్టుకు ఇరువైపులా గోడ రాతలు ఉన్నాయి. రెండు పార్టీల చెందిన నాయకులు టికెట్లు దక్కలేదు. అయినా వాటిని చెరిపి వేయాల్సిన బాధ్యత అధికారులకు ఉన్నప్పటికీ పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వెంటనే గోడ రాతలను తూడుపు వేయాలని పలువురు కోరుతున్నారు.



### నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్

**వీపనగండ్ల మార్చి 27 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామానికి చెందిన సుర గౌని వెంకటస్వామి గౌడ్ మరియు అలివేలమ్మ దంపతుల ఆహ్వానం మేరకు గురువారం అమరావతి కన్వెన్షన్ హాల్లో వారి కుమారుడి వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వర్ రావు పాల్గొని నూతన దంపతులు అరవింద్ గౌడ్ శరత్ యామిని నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మౌలాలి, మీసాల మోహన్, రామచంద్ర గౌడ్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, మీసాల రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

నేడు జగనన్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, మహబూబ్ నగర్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి 10 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఊప ఎన్నిక సాధారణ పరిశీలకురాలు, ఏ.వాణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని వాహనాల్లో సాయుధ పోలీస్ బందోబస్తుతో వాహనాలలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ అధికారులు, సిబ్బంది వెళ్లారు.

# విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోండి

### తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ

**వీపనగండ్ల, మార్చి 28 (జనం సాక్షి)**

విద్య హక్కు చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, మాదిగ సంఘాల నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ, మహా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డ యాదయ్య మాదిగల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2009 విద్య హక్కు చట్టం, ఇప్పటి బిజెపి ప్రభుత్వం 2020 విద్య హక్కు చట్టాలను అమలు చేస్తామని చెప్పి, నేటికీ అమలు చేయకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. విద్య హక్కు చట్టం అమలు చేస్తే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలకు ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం ఉంటుందని వారు అన్నారు. విద్య హక్కు చట్టం అమలు చేసే వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధం చేస్తామని వారు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు మేము వ్యతిరేకం కాదని, విద్య హక్కు చట్టాన్ని అమలు చేస్తే మీకు కలిగే నష్టాన్ని కూడా మేమే ప్రభుత్వంపై ఉద్యమం చేసి, కార్పొరేట్ కళాశాల యాజమాన్యం పక్షాన మా ప్రజా సంఘాలు మీకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన కవి గాయకులు మచ్చ దేవేందర్, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వశ పాక. నరసింహా, సోషల్ జస్టిస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు గ్యార శ్రీనివాస్, తెలంగాణ క్రైమ్ కంట్రోల్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్, దళిత ముస్లిం ఏక్తా ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షురాలు సంగీత జిన్నా, తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మీసాల రుద్రమదేవి, మహా ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కొమురయ్య, ప్రభాకర్, యాదగిరి, తెలంగాణ దండోరా స్టూడెంట్ స్టేట్ కోఆర్డినేటర్ మీసాల ఎల్లేష్, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం నాయకుడు అశోక్, వివిధ సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యదేచ్ఛగా అక్రమ బ్లాస్టింగులు

**మొదటి పేజీ తరువాయి..**

విచ్చలవిడిగా బ్లాస్టింగ్ నిర్వహిస్తుంటే అనుమతులు ఇవ్వాల్సిన మైనింగ్ శాఖ పట్టించుకోకపోవడంతో అక్రమ బ్లాస్టింగ్లు అక్రమ మట్టి రవాణాను యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు స్థానిక అధికారుల మౌనం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు భారీ ఎత్తున నాయకులతో కుమ్మక్కైనందున అధికారుల మౌనం అని ప్రజలు అంటున్నారు మండల జిల్లా అధికారులు అక్రమ బ్లాస్టింగ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అక్రమం బ్లాస్టింగ్‌లపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ అక్రమ మైనింగ్‌పై చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నిరుపేద వధువుకు పుస్తె మట్టెల పంపిణీ

**చిన్నశంకరంపేట మార్చి 27 (జనం సాక్షి)**



చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలో కర్రె కవిత కరే రాజయ్య కూతురు వివాహంకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో ఎం ఎస్ ఎస్ ఓ సహకారంతో బుధవారం పుస్తె మట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, సంగని సంజీవులు, సందీప్ ,మహేష్ గౌడ్, కుంట శ్రీనివాస్, కర్రె రాములు, చంద్రశేఖర్ గౌడ్, తాళ్ల సిద్ధ గౌడ్, పాల్గొన్నారు.

## చోరీకి గురైన రెండు సెల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

### చిన్న శంకరం పేట ఎస్ఐ నారాయణ గౌడ్

**చిన్నశంకరంపేట మార్చి 27 (జనం సాక్షి)**

గత రెండు నెల క్రితం చిన్న శంకరంపేట మండల కేంద్రంలో బుధవారం మార్కెట్లో కూరగాయలు తీసుకునేందుకు వెళ్లగా మార్కెట్లో గుర్తు తెలియని వ్యక్తులు జేబులో నుండి మొబైల్ ఫోన్ లను దొంగిలించారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో సూరారం గ్రామానికి చెందిన తలారి రమేష్, చాకలి మహేష్ ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫోన్లను టాపింగులో పెట్టగా సోమవారం రెండు ఫోన్లు గుర్తించి వారి దగ్గర నుండి పోలీసులు స్వాధీనపరచుకున్నారు. ఫోన్లు పోగొట్టుకున్న వారికి సమాచారం ఇచ్చి బుధవారం ఇరువురికి స్థానిక ఎస్సై నారాయణ గౌడ్, రాజశేఖర్ చేతుల మీదుగా అందించారు. దీంతో ఇరువురు వ్యక్తులు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతూయువకుడు మృతి

**చిన్నశంకంపేట మార్చి 27 (జనం సాక్షి)**

మద్యానికి బానిసై పురుగుల మందు సేవించి ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారని స్థానిక ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధి అంబాజీపేట గ్రామానికి చెందిన ధ్యాప శశి కుమార్ ( 26) మద్యానికి బానిసై 15 రోజుల నుండి అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రిలో చికిత్స పొందాడు ఈనెల 23న పురుగుల మందు సేవించడం వల్ల హైదరాబాదులోని అరుంధతి ఆసుపత్రి గండి మైసమ్మ వద్ద చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు మృతి చెందినట్లు మృతుని అన్న ధ్యాప రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## వెల్దుర్తిలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు

**వెల్దుర్తి మార్చ్ 27 (జనం సాక్షి)**

సాధారణ ఎన్నికల దృశ్య శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తుగా కేంద్ర బలగాలతో ఫ్లాగ్ స్కోడా నిర్వహించడం జరిగింది. తూప్రాన్ సీఐ కృష్ణ అన్నారు గురువారం రోజున వెల్దుర్తి మండల కేంద్రంలో ఎన్నికల్లో భాగంగా వాహనాలలో 50 వేలకు మించిడబ్బులు తరలించవద్దని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు ప్రజలంతా సహకరించాలని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లు డబ్బుకు గాని మద్యానికి గాని అమ్ముడుపోవద్దని ఆయన అన్నారు ఎవరైనా సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమం

సదాశివపేట మార్చి 27 (జనం సాక్షి):

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ శ్రీకృష్ణ నగర్ కాలనీ స్వస్తి శ్రీ చంద్రమాన శోభాకృతవనామ సంవత్సర పాల్గొన తదియ గురువారం తేదీ 28 మార్చి నుండి ఫాల్గుణ పంచమి శనివారం 30 మార్చి వరకు శ్రీ పంచముఖ ఆంజనేయ గణపతి నవగ్రహ శివలింగ సహిత నంది ధ్వజస్తంభ ప్రతిష్ట మహొత్సవం శ్రీ మాధవనంద సరస్వతి స్వామి తోగుట వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరపడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాములు స్వీకరించగలరని ఆలయ కమిటీ వారు తెలియజేయడం జరిగింది.

# 100 రోజుల పాలనే మా రెఫరెండం

**మొదటి పేజీ తరువాయి..**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నాయకులు అందరూ ఇక్కడ ఉంటే, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ గోవా ఎందుకు పోయారని, మందు పంచడానికా, డబ్బులు పంచడానికా లేక వినోదాన్ని పొందడానికా అని ఆయన ప్రశ్నించారు. ఓ పక్క కవిత జైలు పాలు అయిందన్న సోయి కూడా లేకుండా కేటిఆర్ గోవాలో విందులు వినోదాలతో మునిగి తేలుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలపై స్పందించేందుకు, పోరాటం చేసేందుకు 39 మందిని అసెంబ్లీకి పంపితే వారు తోక ముడుచుకుని ఉన్నారని, నిస్తేజంగా మారిపోయారని అందుకే వారి నోరు మెదపడం లేదని అన్నారు. 'ఉట్టి ఎరుగని అమ్మ స్వర్గానికి నిచ్చెనలు " అన్న రీతిన దేశాన్ని ఉద్ధరిస్తానని బయలు దేరి బొక్క బోర్లా పడ్డారని ఆయన చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు పోటిగా నిలిచిన అభ్యర్థి బలమైన వ్యక్తి అయితే చాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానీ, బిజెపి అభ్యర్థి కానీ మరే ఏ పార్టీ తరపున పోటీ చేసినా వారి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని, అధికారం, డబ్బు బలం చేతనే ఫోన్ ట్యాపింగ్ వ్యవస్థ ను ఏర్పాటు చేసి భయపెట్టి ప్రజలు చేత ఓట్లు వేయించుకున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ పైన ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే సిట్ కు కాంప్లేంట్ ఇవ్వాలని బాధితులకు ఆయన సూచించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో అర్థం చేసుకోవచ్చని , కేంద్రంలో నిఘా సంస్థలు ఉన్నా ఎందుకు స్పందించడం లేదని, మోడి కి, అమిత్ షా కు తెలియకుండా నే తెలంగాణ లో ఫోన్ ట్యాపింగ్ రికార్డు జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. బిజేపి , బిఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ని ఇరుకున పెట్టేందుకు కుట్రలు చేస్తే, ప్రజలు వారి కుట్రలు తిప్పి కొట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీని బ్రతికించు కోవాలంటే కేసిఆర్ , కేటిఆర్, హరీష్ రావు పార్లమెంటు ఎన్నికల్లో నిలబడి బిఆర్ఎస్ పార్టీకి జవసత్వాలు నింపాలని ఆయన సలహా ఇచ్చారు. హరీష్ రావు ఏదో కొత్త లెక్కలు చెబుతున్నారని, ఎక్కడ నుంచి తెచ్చారో తెలియదు కానీ మూడు నెలల్లో నే 180 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అంటున్నారని, కానీ బిఆర్ఎస్ పాలనలో వేలకొద్దీ రైతులు ఆత్మహత్యలు లెక్కలు ఎక్కడ పోయాయని ఆయన ప్రశ్నించారు. ఇక పార్లమెంటు ఎన్నికలు తరువాత కల్వకుంట్ల కుటుంబం మొత్తం తీహార్ జైలుకు పోతారని ఆయన జోష్యం చెప్పారు.

## ఘనంగా ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



**వెల్దుర్తి మార్చి 27 జనం సాక్షి**

జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి బస్టాండ్ చౌరస్తా వద్ద భారీ కేకును కట్ చేసి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను బ్రెడ్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆవుల రాజిరెడ్డి గారి రాజకీయ ప్రస్థానం ప్రారంభమై నర్సాపూర్ నియోజకవర్గంలో ఒక గొప్ప నేతగా ఎదిగాడని ఎంతోమంది పేద ప్రజలకు ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు ఎంత ఎదిగాము అన్నది కాదు ప్రజల వద్ద ఎంత ఒదిగి ఉన్నామో ఆవుల రాజిరెడ్డిని చూసి ప్రతి ఒక్క రాజకీయ నేత నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంగడిపేట సుధాకర్ గౌడ్, తలారి మల్లేశం నర్సింహారెడ్డితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

**టేక్మాల్ మార్చి 27 (జనం సాక్షి)**

టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో బుధవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గురు మదనానంద శారదా పీఠాధీశ్వరులైన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి పర్యవేక్షణలో పూజ కార్యక్రమములు జరిపారు. మంగళవారము ఉదయం శ్రీ విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన గ్రామములోని ప్రతి ఇంటి నుండి భక్తులు జలములు తీసుకొని వచ్చి స్వయముగా శ్రీ స్వామివారికి జలాభిషేకం, అలంకరణ తదుపరి శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి పాదురా పూజ. అనంతరం శ్రీ స్వామి అనుగ్రహ భాషణము మధ్యాహ్నం సత్యనారాయణస్వామి సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు. బుధవారము ఉదయం మూల వరులకు నిత్య పూజలు, రుద్రాభిషేకం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణ మహొత్సవం హారతి, తీర్థ ప్రసాద మరియు అన్నప్రసాద వితరణము సాయంత్రం శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ ఉత్సవ మూర్తులు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అవుసుల మల్లేశం చారి

వెల్దుర్తి మార్చ్ 27 (జనం సాక్షి)

వెల్దుర్తి మండల బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొప్ప సంఘ సేవకుడైన హౌస్ల మల్లేశం చారి తమ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఆయనతో పాటు వెల్దుర్తి గ్రామపంచాయతీకి చెందిన ఐదుగురు వార్డు సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని మాటలతో సమయపాలన చేసింది గాని టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏ విధమైన న్యాయం జరగలేదని అదే కాంగ్రెస్ పార్టీ వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్నదని సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితమై ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు.



## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై

**రాయికోడ్ మార్చి 27 (జనం సాక్షి)**

రాయికోడ్ మండల అల్లాపూర్ గ్రామంలోని గురుకుల గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులకు బుధవారం స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా ప్రభావం, సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలు, అపరిచిత వ్యక్తుల పట్ల ఎట్లా ఉండాలనే అంశాలపై వివరించారు. రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, సమాజంలో జరుగుతున్న నేరాలు సమాజ రుక్మతలు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, విద్యా ప్రాముఖ్యత, క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలిపారు.ఎవరైనా వేధించిన ,రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు.